కూడా ఎయిడ్స్ వచ్చే ప్రమాదం వుంది. కావున మీకు లైంగికంగా మీవారితో కలవాలని వుంటే నిరోధ్ వాడుతూ కలువవచ్చు. ముద్దూముచ్చట్లకు కూడా ఇతరుల మాదిరిగా విచ్చలవిడిగా జరుపుకోకుండా కొన్నిహద్దులు పాటిస్తే ఆరోగ్యరీత్యా శ్రేయస్కరం అవుతుంది. కాని పిల్లలు కవాలన్న ఆశమాత్రం వదులుకోవడం మంచిదని సంభోగజనిత రోగ నిపుణునిగా ఎయిడ్స్‌వ్యాధి నిపుణునిగా నా సలహా.

రాందాస్ భీమునిపట్నం.

★ ఎయిడ్స్‌వ్యాధిగల రోగిని ముద్దు పెట్టుకోవచ్చా?

● ఎయిడ్స్‌వ్యాధిగల రోగి స్రవించే అన్ని ద్రవాల్లో ఎయిడ్స్‌కు సంబంధించిన హెచ్.ఐ.వి. వైరస్‌లు వున్నట్లే లాలాజలం కూడా ఈ వైరస్‌లలో కలుషితమై వుంటుంది. ఇక ముద్దు పెట్టుకోవడం అనేది ఏ ప్రదేశంలో అనేది కూడా ఈ వ్యాధి సంక్రమించడానికి కారణం అవుతుంది. ఎయిడ్స్‌రోగి చెంపపైనో, నుదురుపైనో ముద్దుపెట్టుకుంటే ఆరోగ్యవంతుని పెదవుల్లో ఏ గాట్లు, గాయాలు లేకున్నట్లయితే ఎయిడ్స్‌వ్యాధి వచ్చే ప్రమదాం లేదు. అదే పెదవిపైనో లేక మర్మాంగాలపైనో, మలమార్గ, ముఖద్వారంపైనో అయితే అక్కడ చర్మం అతి పలుచగా వుండి కంటికి కనపడని సూక్ష్మమైన గాయాలు ఏర్పడడానికి అవకాశం వుండి తద్వారా ఎయిడ్స్ వైరస్‌లకు పైన పెట్టుకునే ముద్దు దొంగచాటు ముద్దులుగా క్షణకాలంలో జరిగితే ఎయిడ్స్‌సోకే ప్రమాదం అంతగా లేకపోవచ్చు. కొన్ని నిముషాల తరబడి ఒకరినొకరు ఎదురుబడి ఒకరి పెదవులను ఒకరు చప్పరిస్తూ కాలం గడిపితేమాత్రం ఎయిడ్స్ ఏ ఒక్కరికి ఉన్నాకూడా ఇతర భాగస్వామికి సోకుతుందని హెచ్చరించక తప్పదు కాబట్టి ఎయిడ్స్‌రోగిని ముట్టుకోవచ్చు ఫర్వాలేదు కాని కట్టుకున్నభార్య అయినా కూడా మునుపటిలాగా ముద్దుపెట్టుకోవడానికి హద్దు చెప్పాల్సి ఉంటుంది.

బాలకోటేశ్వరరావు కడప.

★ ఎయిడ్స్‌వ్యాధి రాకుండా నివారించుకునే చర్యలలో డిస్‌పోజిబుల్ సిరంజిన్‌ను వాడడం ముఖ్యం అన్నట్లుగా డిస్‌పోజబుల్ షేవింగ్ బ్లేడ్లను కూడా వాడాలని ఒక వైద్యుడు సలహా ఇచ్చినట్లు ఎక్కడో చదివాను. ఇది ఎంతవరకు నిజం?

● బాగా మరిగించని సూదులను వాడడం వల్ల ఒకరికి వున్నవ్యాధికి ఇంకొకరికి సోకినట్లే ఎయిడ్స్‌వ్యాధి కూడా సోకుతుంది. ఇతర వ్యాధులు సోకితే ప్రాణం పోయే ప్రమాదం లేకపోవచ్చు. కానీ ఎయిడ్స్‌వ్యాధి సోకితే మాత్రం ఇప్పటివరకు ప్రాణం పోవడం ఖాయం. అందువల్ల బాగా మరిగించిన సూదులనే వాడమని ఎయిడ్స్‌వ్యాధి ప్రబలివున్న ఈ తరుణంలో దేశదేశాల నుండి హెచ్చరికలు చేయబడుతూనే వున్నాయి. మరిగించడం అనేది మానవుని చేతులో నడపబడే యంత్రమే. లేదా పాత్రయో వుంటుంది కాబట్టి అది ఎంతవరకు సంపూర్ణంగా వ్యాధిక్రిములను తొలగించ గల్గుతుందో చెప్పడం చాలా కష్టం. కావున ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఏ చిన్నమాది వేయించుకున్నా అది డిస్‌పోజబుల్ సిరంజితో వెయించుకోవడమే మంచిదని పల్లెపల్లెలో కూడా ప్రచారంలో వుంది. „అందువల్ల ఎయిడ్స్‌వ్యాధి రాకుండా చూసుకునే జాగ్రత్త చర్యల్లో 'డిస్‌పోజబుల్' ఎలా అవసరమో డిస్‌పోజబుల్ షేవింగ్ బ్లేడ్లు కూడా అవసరం అనేది నిర్వివాదాంశం. ఎందుకనగా షేవింగ్ చేసుకున్న చర్మలో రక్తస్రావం సాధరణం. అదే ఎయిడ్స్‌వైరస్ రక్తప్రవేశం ,చేయడానికి కారణం కావొచ్చు. కావున డిస్‌పోజబుల్ షేవింగ్ బ్లేడ్లను వాడడం సమంజసం. ఆర్థికపరంగా లేదా ఇతర పరిస్థితులపరంగా డిస్‌పోసబుల్ బ్లేడ్లను వాడలేకున్నట్లయితే ఎవరి షేవింగ్ బ్లేడ్లను వారే వాడుకోనుట మేలు.

# ఐడియా



ఆ గదిలో వాళ్ళిద్దరే ఉన్నారు శిల్ప, చందు. ఒకరికెదురుగా, ఒకరు. ఒకరినొకరు చూసుకుంటూ కూర్చున్నారు. ఆ చూపుల్లో తపన — ఏదో చెయ్యాలనీ కోరిక... మరి ఏదో తెలియని భయం!... అందుకే ఆలోచిస్తున్నట్లున్నారు.

శిల్ప మోకాలిపై గడ్డం ఆన్చి కూర్చుంది. చందుగడ్డం క్రిందచేయి పెట్టుకొని సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు. సడెన్‌గా చందు బుర్రలో ఏదో ఆలోచన ఫ్లాష్ అయింది.

శిల్పకు దగ్గరగా జరిగాడు చందు.

శిల్ప కొద్దిగా సిగ్గుతో బిడియపడింది.

దగ్గరగా వంగి శిల్పచెవిలో ఏదో గుసగుసలాడాడు. అమ్మో! వద్దన్నట్లుగా భయంతో తల అడ్డంగా ఊపింది శిల్ప.

'నీకేం భయం లేదు... నేనున్నానుగా' అంటూ ధైర్యం చెప్పాడు చందు.

శిల్ప మెత్తబడింది.

చందు లేచి ఇంట్లోకి వెళ్ళాడు.

శిల్ప లేచి నిలబడింది. భయం భయంగా చుట్టూ చూసింది. ఎవరు తమని చూడటం లేదని నిర్ధారించుకొని వడివడిగా లోనికి వెళ్ళింది.

చందు వెళ్ళి తలుపు గడియవేస్తూంటే భయం భయంగా చూసింది శిల్ప.

ఇలారా!... అంటూ పిల్చాడు చందు.

వంగు... అన్నాడు...

అలాకాదు... ఇలా మోకాళ్ళు వెంకాన్చి... అన్నాడు.

ఇంక ఎక్కు... అంది శిల్ప.

అబ్బా!... అంటూ బాధగా మూలిగింది శిల్ప.

ప్లీజ్... త్వరగా... కానీ...

ఎవరైనా వస్తారు అంది... శిల్ప.

అబ్బా!... అందడం లేదు... కొంచెం ఎత్తు... అన్నాడు చందూ.

కొన్ని క్షణాల తర్వాత...

అమ్మయ్య... అంటూ గట్టిగా నిట్టూర్చారిద్దరూ.

ఇక ఆగలేక పోయాన్నేను. తలుపు గడియపెట్టి వీళ్ళిద్దరూ... అమ్మో! మరీ బరితెగించారు... అనుకుంటూ అనుమానంగా కిటికిరెక్క తెరచి చూశాను.

లోపల దృశ్యం చూసిన నాకు నవ్వాగలేదు.

ఆరేళ్ళ శిల్ప... నాల్గేళ్ళ చందు అటకమీదున్న జిలేబీల డబ్బా తీసికొని దొంగతనంగా తింటున్నారు.

— సాహిత్య.